17
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
02 మంగళవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

## జిల్లాలో ప్రణాళిక బద్ధంగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి కలెక్టరేట్, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలో ప్రణాళిక బద్ధంగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు తగిన కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుండి పోస్టల్ బ్యాలెట్ మరియు హెూం ఓటింగ్ కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, అధికారుల బాధ్యతలు మరియు వారు నిర్వహించాల్సిన విధులపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలు తెలుసుకొని పలు అంశాలలో దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ అండ్ హెూం ఓటింగ్ కు

## జనసేనలోకి అరవ శ్రీధర్

### రసవత్తరంగా రైల్వే కోడూరు రాజకీయం

### జనసేన అభ్యర్థి మార్పు తధ్యం అంటున్న శ్రేణులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్:రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి విషయంలో ఎవరు ఊహించని మార్పులు చోటు చేసుకునే అవకాశం మెండుగా కనిపిస్తుంది. సోమవారం నాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ జనసేన తీర్థం పుచ్చుకోవడంతో ఒక్కసారిగా రైల్వే కోడూరు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇటీవల జనసేన టికెట్ ను భాస్కరరావుకు కేటాయించడం కేటా యించడం, ఆ అభ్యర్థికి సహకరించినందుకు ఎవరు ముందుకు రాకపోవడం, అభ్యర్థిని మార్చాలంటు పెద్ద ఎత్తున కార్యకర్తలు డిమాండ్ చేయడంతో పలువురు అభ్యర్థి మార్పు తధ్యమని ఇటీవల ప్రచారం చేశారు. అయితే రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉన్న అరవ శ్రీధర్ జనసేన కండువా కప్పుకోవడంతో అభ్యర్థి మార్పు తప్పదని అర్థమవుతుంది. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపిలో ఉన్న నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులతో పాటు టికెట్ దక్కించుకునేందుకు చాలామంది పోటీ పడ్డారు. అయితే రైల్వే కోడూరు టికెట్ టిడిపికి కాకుండా జనసేనకి ఇవ్వడంతో టిడిపి

## కడప పార్లమెంట్‌కు ముక్కోణపు పోటీ...

**●వైసిపి అవినాష్ రెడ్డి, ●కాంగ్రెస్ షర్మిల ●టిడిపి భూపేష్ రెడ్డి ●త్రిముఖపోటీగా మారిన కడప పార్లమెంట్ స్థానం ●గెలుపు ఎవరిని వరించనుందో?**







కడప బ్యూరో, మేజర్న్యూస్: కడప పార్లమెంట్ స్థానం ముక్కోణపు పోటీకి సిద్ధమయ్యింది. వైఎస్ కుటుంబం నుంచి ఇరువురు ఇదే స్థానానికి పోటీ చేయడం ఓటర్లను ఆర్చర్యానికి గురుచేస్తున్నది. అలాగే తెలుగు దేశం పార్టీ నుంచి జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి అయిన భూపేష్ రెడ్డి ఈ ఎన్నికలలో ఎంపి అలభ్యర్థిగా పార్టీ నిర్ణయించడంతో రంగంలోకి దిగుతున్నాడు. వీరిలో భూపేష్ రెడ్డి చిన్నవయస్సు కలిగిన నాయకుడని చెప్పవచ్చు. అలాగే అవినాష్ రెడ్డి రెండు పర్యాయాలు ఎంపిగా గెలుపొందారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వైసిపి తరుపున పార్టీ అధిష్ఠానం టికెట్టు ఖరారు చేయడంతో మూడవ సారి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపు సాధించి హ్యాట్రిక్ కొట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ షర్మిల పార్టీ అధిష్టానం మేరకు కడప పార్లమెంట్ అభ్యర్థిగా రంగంతోకి దిగుతున్నారు. ముఖ్యంగా షర్మిల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉంటున్నారు. ఈమె పార్టీలో ఉత్సాహానికి నింపేందుకు రకరకాల రాజకీయ వ్యూహాలు రచిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ అభ్యర్తులను పార్లమెంట్ అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. షర్మిల కడపలో పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారని, ఆ పార్టీలోని నాయకులలో మంచి ఉత్సాహం కలిగినట్లు కడపలో అన్ని స్థానాలలో కూడా గట్టి పోటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే టిడిపి పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి కుటుంబం రాజకీయ నేపద్యం కలిగిన కుటుంబంగా కడప జిల్లాలో సుపరిచితులే. కడప పార్లమెంట్ బరిలో ముక్కోణపు పోటీ అనివార్యం అయ్యింది. ఈ ముగ్గరిలో ఇద్దరు ఎంపి అభ్యర్థులు వైఎస్ కుంటుంబం నుంచే తలపడటం రాజకీయంగా ఎవరెవరు ఎటువంటి రాజకీయాలు రచించుకుంటారో వారి వారి గెలుపులను ఎలా మలుచుకుంటారో చూడాలి. ఈ ముగ్గరి అభ్యర్థుల గెలుపు ఓటములను ఓటర్లు తమ విలువైన ఓటుతో తీర్పు ఏవిదంగా ఇవ్వనున్నారో వేచిచూడాల్సిందే....

## రాజంపేటలో బత్యాలకు బ్రహ్మరథం

**●రాజంపేట టికెట్ కేటాయించాలంటూ భారీ ర్యాలీ ●వేలాదిగా హాజరైన మద్దతు దారులు ●జై బత్యాల నినాదాలతో దద్దరిల్లిన రాజంపేట ●బత్యాల ముద్దు, సుగవాసి వద్దు అంటూ ప్లకార్డుల ప్రదర్శన**

రాజంపేట, మేజర్న్యూస్: పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో సోమ వారం నాడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ భత్యాల చెంగల్ రాయుడు కి ఆయన మద్దతు దారులు బ్రహ్మరథం పట్టారు. ఇటీవల రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థిగా బత్యాలను కాకుండా సుగవాసి బాల సుబ్రమణ్యం ను టిడిపి అధిష్టానం ప్రకటించడంతో సోమవారం నాడు వేలాదిగా హాజరైన బత్యాల మద్దతు దారులు రాజంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. బత్యాల ముద్దు సుగవాసి వద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, జై భత్యాల నినాదాలతో రాజంపేట ను హెూరెత్తించారు. ముందుగా రాజంపేట సమీపంలో ఎస్సార్ కళ్యాణమండపం నుండి ర్యాలీ ప్రారంభించి, పాత బస్టాండు, మార్కెట్ మీదుగా అమ్మవారి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ, భత్యాలకు మద్దతుగా కథం తొక్కారు. కార్యకర్తలతో కలిసి బత్యాల కూడా ర్యాలీలో పాల్గొని, రాజంపేట నియోజకవర్గంలో తమ సత్తా ఏంటో చూపించేందుకు ప్రయత్నించారు. బత్యాలకు మద్దతుగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పెద్ద ఎత్తు న టిడిపి కార్యకర్తలు పాల్గొనడం తో రాజంపేట



సోమవారం పసుపు మాయం అయ్యింది. అంచనాలకు మించి మద్దతు దారులు ర్యాలీలో పాల్గొనడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, స్వయంగా టిడిపి కార్యకర్తలు, బత్యాల మద్దతు దారులే ట్రాఫిక్ నియంత్రించారు.

### బత్యాల కు టికెట్ ఇస్తేనే రాజంపేటలో టిడిపి గెలుపు

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో

మిగతా 2 లో

## తెలవారకముందే తెల్లవారిన బ్రతుకులు

### ఆటోను ఢీకొన్న టిప్పర్.. ఇద్దరు కూలీలు మృతి

### అత్తిరాల దళితవాడలో విషాదఛాయలు.



రాజంపేట మేజర్న్యూస్ :రెక్కాడితే గాని డొక్కాడని దినసరి కూలీల బతుకులు తెలవారకముందే టిప్పర్ రూపంలో కబళించాయి. హత్యరాల దళితవాడకు చెందిన కూలీలు సోమవారం తెల్లవారుఝామున మండల పరిధిలోని బావికాడ పల్లెలో నిమ్మ తోటలో పనిచేసేందుకు ఆటోలో వెళుతుండగా పోలి గిరిజన

మిగతా 2 లో

# రాజంపేటలో బత్యాల కు బ్రహ్మరథం

మొదటి పేజీ తరువాయి

బత్యాల చెంగల్ రాయుడు కు టికెట్ కేటాయిస్తేనే టిడిపికి గెలుపు సాధ్యమవుతుందని, అనేక సంవత్సరాలుగా క్యాడర్ను కాపాడుకుంటూ, సమస్యలపై పోరాడుతూ గ్రామ గ్రామాన టిడిపిని బలోపేతం చేశారని, ప్రస్తుతం టిడిపి గెలిచే ఖచ్చితమైన సీట్లలో రాజంపేట ఉందని, అలా కాకుండా ఈ ప్రాంతం వాసి కాని, ఈ నియోజకవర్గానికి పరిచయం లేని వ్యక్తులకు టికెట్ కేటాయించడం దారుణమని, ఇలా చేయడం వల్ల టిడిపి కార్యకర్తలు నాయకులు మనోభావాలు దెబ్బతింటాయని, ఈ నిర్ణయం వలన రాజంపేటలో టిడిపి గెలుపు అసాధ్యమని పలువురు కార్యకర్తలు నాయకులు వ్యాఖ్యానించారు. గ్రామస్థాయిలో కూడా వైసిపి ని దీటుగా ఎదుర్కోవాలంటే బత్యాలే సరైన అభ్యర్థి అని, ఇప్పటికైనా అధిష్టానం వివరాలు ఆలోచించి బత్యాలను అభ్యర్థిగా ప్రకటిస్తే భారీ మెజార్టీతో విజయం సాధించి చంద్రబాబుకు బహుమతిగా అందిస్తామని పలువురు టీడీపీ కార్యకర్తలు తెలియజేశారు. బత్యాలకు మద్దతుగా సోమవారం నాడు భారీగా టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడంతో రాజంపేట టిడిపి రాజకీయం రసవత్తరంగా మారింది.



## టీడీపీతో బీసీల సమగ్రాభివృద్ధి

- గాలివీడులో టీడీపీ జయహో బిసి సదస్సులో రాంప్రసాద్ రెడ్డి



గాలివీడు, మేజర్ న్యూస్: బీసీల సమగ్రాభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని రాయచోటి నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గాలివీడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యం అవరనంలో లో సోమవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీ సంక్షేమాన్ని నీరుగార్చిందన్నారు. బీసీలను జగన్మోహనరెడ్డి అన్ని విధాలుగా మోసగించారని విమర్శించారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అందుకు మీరంతా వెన్నంటి ఉండాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధి స్తుందని, దాంతో బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తక్షణమే ఎస్సి ఎస్ టి లకు ఎలా చట్టాలు వునాయో అలానే బిసి ల కోసం ప్రత్యేక చట్టం హక్కులు తెస్తారని అన్నారు. తెలుగుదేశం అంటేనే బిసి ల పార్టీ అని మన మందరం చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి నీ చేసుకుందామని పిలుపు నిచ్చారు. జయహో బీసీ కార్యక్రమానికి రాంప్రసాద్ రెడ్డి అభి మానులు, పార్టీ బిసి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బస్టాండ్ వద్ద టీడీపీ శ్రేణులతో నాయకులు బాణసంచా కాల్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి వందల సం ఖ్యలో పార్టీ కార్యాలయం వరకు ముందుకు కదిలారు. గాలివీడు మండలం లో వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని పార్టీ అధికారంలోకి రాగానే ఇక్కడి వారందరికీ సాగునీరు, త్రాగునీరు అందిస్తా మన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వ్యక్తిని కాదని ఆయన ఏద్దేవా చేసారు. టిడిపి అధికారం లోకి రాగానే మండల బిసిలకు సింహ భాగాన్ని కేటాయిస్తామన్నారు. నాలుగు పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గాలివీడు మండల బిసిలకు ఏమిచేశారో చెప్పా లన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలు లోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ళ నుండి బిసి లకు విముక్తి కలిగిస్తా నన్నారు. ఎవరితోనూ వ్యక్తిగత తనకు ఎటువంటి విభేదాలు లేవని అను నిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా వున్నానని ఎప్పుడూ ఉంటానని పార్టీ గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుం టానని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల టీడీపి నాయకులు కార్యకర్తలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట చేతికి అందక రైతు ఆత్మహత్య

ఖాజీపేట, మేజర్‌న్యూస్:ఖాజీపేట మండలం, దుంపల గట్టు బీసీ కాలనీ కి చెందిన బుక్కన శివ శంకరయ్య (36) పెట్టిన పంట చేతికి అందక పోవడం తో ఆత్మహత్య చేసుకొన్నాడు రైతు బుక్కన శివ శంకరయ్య పెట్టిన పైరు దెబ్బతినడం వల్ల పురుగుల మందు తాగడంతో చికిత్స కోసం కడప నగరంలోని రిమ్స్ కు తరలించారు . శివ శంకరయ్య రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నేతలు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తీవ్ర ఆవేదన చెందారు. సోమవారం సాయంత్రం దుంపలగట్టు లోని వారి స్వగృహంలో శివ శంకరయ్య మృతదేహం పై రెడ్యం సోదరులు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం వ్యక్త పరిచారు. వారి కుటుంబం సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.రైతు శివశంకరయ్యకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రెడ్యం సోదరులు కోరారు.

## పొలాలకు నిప్పు పెట్టడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం



చెన్నూరు, మేజర్‌న్యూస్ :మండలంలోని చినమాచుపల్లె గ్రామ పొలాల నూర్పుల్ల అనంతరం వదిలేసిన చెత్తకు అకతాయిలు నిప్పు పెట్టడం వల్ల అగ్ని మంటలు చెలరేగి 33 కెవి లైన్ల కింద అలాగే చుట్టుపక్కల వ్యాపించి విపరీతమైన ఉష్ణోగ్రత చెందడం వల్ల 33 కెవి ఇన్సులేటర్లు అన్నియు పగిలిపోవడం జరిగిందని ట్రాన్స్కో ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు చిన్నమాచుపల్లె పరిధిలోని పంట పొలాల్లో కొంతమంది ఆకతాయిలు అగ్గి పెట్టడంతో పంట పొలాల్లోని చుట్టుపక్కల మంటలు చెలరేగి అక్కడే ఉన్న 33 విద్యుత్ లైన్లకు అలాగే విద్యుత్ తీగలకు మంటలు వ్యాపిం చడం వల్ల ఉష్ణోగ్రతల వల్ల 33 కెవి విద్యుత్ లైన్ల తీగలు సాగిపోయి విద్యుత్ సరఫరాలో తీవ్రమైన అంతరాయం ఏర్పడిందని ఆయన తెలిపారు.తమకు విషయం తెలియగానే తమ సిబ్బందితో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసి కాలిపోయిన తీగలను సరి చేయడంతో పాటు విద్యుత్తుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## జనసేనలోకి అరవ శ్రీధర్

శ్రేణులు నిరాశపడినా, గెలిచే సత్తా ఉన్న అభ్యర్థి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మరి సోమవారం నాడు స్వయంగా టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డి దగ్గరుండి అరవ శ్రీధర్ ను పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేర్పించడంతో అభ్యర్థి మార్పు తప్పదని, జనసేన తరపున అరవ శ్రీధర్ అభ్యర్థి అవుతారని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రైల్వే కోడూరు నియోజకవర్గం లో చోటు చేసుకుంటున్న ట్విస్ట్ లు మాత్రం నెవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్ గా తయారవుతున్నాయి. మరి రాబోయే ఎన్నికల్లో పోలింగ్ సమ యానికి ఎన్ని ట్విస్టులు చూడవలసిస్తుందా అని రైల్వే కోడూరు ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రణాళిక బద్ధంగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ

సంబంధించి ఏప్రిల్ మరియు మే మాసాల్లో తేదీల వారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై తగిన కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ఈటిపిబిఎస్ ద్వారా సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ మరియు జనరేషన్ ను పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఏపిఓ, ఓపిఓ, మైక్రోఅబ్జర్వర్లు, పోలీసులు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు తదితర అంశాలలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## తెలవారకముందే

కాలనీ వద్ద మందరం వైపు ఇసుకకు వెళుతున్న టిప్పర్ ఢీకొని తాళ్లపాక వెంకటలక్ష్మి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మంద ఆదిలక్ష్మమ్మ పరిస్థితి విషమించడంతో స్థానికులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదిలక్ష్మమ్మ మృతి చెందింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలైనట్లు బంధువులు పేర్కొన్నారు. ఇసుక టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలియజేస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. హత్యారాల దళితవాడకు చెందిన ఇరువురు మహిళలు ఒకేరోజు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. దహన సంస్కారాలకు చమర్తి ఆర్థిక సాయం. హత్యరాల దళిత వాడికి చెందిన మహిళలు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారన్న విషయం తెలియగానే రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మృతుల కుటుంబీకులకు దహన సంస్కారాలకు గాను తక్షణసాయంగా 20 వేలు ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రోగులకు అందుబాటులో లేని ప్రభుత్వ వైద్య సిబ్బంది

### మూడు గంటలకే విధుల నుంచి నిష్క్రమణ

చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేసే వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో లేరని మూడు గంటల సమయానికి వారు విధుల నుంచి నిష్క్రమిస్తున్నారని తెలుస్తున్నది నిన్న పాత్రికేయులు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని వెళ్లినప్పుడు ఇద్దరు డాక్టర్లు ఉంటే ఎవరూ కూడా అందుబాటులో లేకపోవడం ఒకరు 104 విధులలో విధులు నిర్వహిస్తున్నారని మరొకరు పర్సనల్ సమస్యలతో ఇక్కడి నుంచి వెళ్లారని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది తెలియజేయడం నిర్లక్ష్యానికి పరాకాష్ట ని చెప్పవచ్చు . సోమవారం అంబేద్కర్ సర్కిల్ లో ప్రమాదం జరిగినది ప్రమాద బాధితులు తమ యాక్సిడెంట్ జరిగిన వ్యక్తిని తీసుకొని 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే నాలుగు గంటల సమయానికి అక్కడ వైద్యులు లేకపోవడంతో అక్కడే ఉన్న నర్సులు మాత్రమే వారికి చికిత్స చేయడం తీవ్ర విమర్శలకు భావిస్తుంది ప్రమాదం జరిగిన వ్యక్తి కోమాలోకి వెళ్లడంతో బంధువులలో తీవ్ర ఆందోళన అలజడి ఎక్కువైన అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బందిని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు నాలుగు గంటలకు ప్రమాద బాధితుడిని హాస్పిటల్కి తీసుకొని వస్తే కనీసం ఐదు గంటల 30 నిమిషాలకు కూడా వైద్యులు వచ్చి వైద్యం చేయకపోగా బయట ప్రాంతాలకు కూడా రిఫర్ చేయకపోవడం తో 108 లో ఆగమేఘాల మీద రాజంపేటకు తరలించడం జరిగింది కచ్చితంగా ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉంటే రోగులకు సేవ చేసే దానికి ఎలాంటి సమస్యలు ఉండవు కానీ దురదృష్టం చిట్వేలు డాక్టర్ల నిర్లక్ష్యానికి ప్రత్యేకంగా ఉన్నారని ప్రభుత్వ ఉన్నత అధికారులు వారి పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు సమాజ సేవకులు మానవ హక్కుల సంఘం సభ్యులు పత్రికా విలేకరుల సమావేశం




లోమాట్లాడుతూ చిట్వేలి ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే భారీ స్థాయిలో ప్రజలను సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి ముందే ధర్నా చేస్తామని వారు తెలియజేయడం జరిగింది ప్రమాద బాధితులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ ప్రాణం యొక్క విలువ మనం అంచనా వేయలేమని కాబట్టి సక్రమంగా విధులు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## వైయస్సార్ జిల్లా వైసీపీ మహిళ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా రాజేశ్వరి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: వైయస్సార్ జిల్లా వైసీపీ మహిళా ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె కు వైసీపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల పట్టణానికి చెందిన రాజేశ్వరి వైసీపీలో కీలక కార్యకర్తగా వ్యవహరిస్తూ సేవలందించినందుకు గుర్తింపుగా జిల్లా స్థాయిలో పదవి కేటాయించడం పట్ల వైసీపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈమె సేవలు జిల్లా వ్యాప్తంగా వినియోగించు కునేందుకు వైసీపీ అధిష్టానం రాజేశ్వరిని జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నియమించడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎం గెలిపించుకోవాలి అని వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైయస్ అవినాష్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ భాస్కర్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి వైఎస్ మధుసూదన్ రెడ్డి కి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కి, వైఎస్ అభిషేక్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు కి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి కి, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఉషారాణి కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని అన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం లోని ఖాజీపేట పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ ఆర్య వైశ్య నాయకుడు సుంకు సత్యం (కలెక్టర్.) నివాసంలో పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సత్యం ఆహ్వానం మేరకు వచ్చిన నన్ను ఆర్యవైశ్యులు ఏంతో ఆప్యాయంగా ఆహ్వానం పలికారని ఖాజీపేట ఆర్యవైశ్య లందరికీ ఎల్లవేళలా అండగా ఉంటానని మీకు ఎటు వంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్యవైశ్యులందరూ నా గెలుపు కోసం కృషి చేయవల సింది గా కోరారు. ఈ సందర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ ను ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట పంచాయతీలోని ఆర్య వైశ్యులు మురళి, సుబ్బారావు, అబ్బయ్య, శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీటీఎంలో రైలు కింద పడి గుర్తుతెలియని మహిళ మృతి



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్:ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లి మండలం, సిటిఎం ఆంజనేయ స్వామి గుడి పక్కన రైలు కింద పడి గుర్తుతెలియని మహిళ మృతిచెందింది. తీవ్ర కలకలంరేపిన ఘటన సోమవారం సాయంత్రం సీటీఎంలో వెలుగులోకి వచ్చింది.. ఇందుకు సంబంధించి కదిరి రైల్వే ఎస్ఐ రహీం కథనం మేరకు.. మదనపల్లి మండలం, సిటిఎం ఆంజనేయ స్వామి గుడి వద్ద రైలు కిందపడి గుర్తుతెలియని సుమారు 35 ఏళ్ళ మహిళ మృతి చెందింది. చనిపోయిన మహిళను స్థానికులు గుర్తించి వెంటనే కదిరి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రహీం వెంటనే ఘటన స్థలము మధ్యకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం పోస్టుమార్టం కోసం, వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మీడియా ఉద్దేశించి మాట్లాడుతూ సుమారు 35 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని మహిళ పాసి కలర్ చీర ధరించి సుమారు నాలుగున్నర అడుగుల ఎత్తు ఉందన్నారు. ఖరీదైన వస్త్రాలు ధరించి ఉన్న మహిళ కుటుంబ సమస్యల కారణంగా వచ్చి రైలుకు అడ్డంగా నిలబడి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు ఘటన స్థలాన్ని బట్టి తెలిసిందన్నారు. చనిపోయింది ఎవరననేది ఇంకా తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

# పేదల పెన్షన్ల విషయంలో టీడీపీ ఏ రోజు వ్యతిరేకం కాదు

## "టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి"



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని టీడీపి కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు తెలుగుదేశం జనసేన బీజేపి కూటమికి తెలియజేసిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఈరోజు కడప జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తనను కలవడం జరిగిందని తెలిపారు. గతంలో ఒకటో తారీకు వస్తూనే పెన్షన్లను పంపిణి చేసే వైకాపా ప్రభుత్వం ఖజానా లో డబ్బులు లేక పోవడం తో దానిని కప్పి పుచ్చుకునే విధంగా ఆ నెపం టీడీపి పై వేసేందుకు తయారైందని అందులో భాగంగా వాలంటీర్ లను డబ్బులు పంచకుండా టీడీపి అడ్డుకుంటున్నదని ప్రచారం మొదలు పెట్టారని అన్నారు. ఖజానాలో డబ్బు మొత్తాన్ని కాంట్రాక్టర్ల కు దోచిపెట్టి తరువాత జగన్ రెడ్డికే వెళ్ళేటట్టు బిల్లుల రూపంలో చెల్లింపులు చేశారని అన్నారు. ఇప్పుడు ప్రజలకు పెన్షన్లను చెల్లించడానికి డబ్బులు లేక పోవడం తో టీడీపి మీద బురద చల్లే కార్యక్రమానికి తెర లేపారని అన్నారు. మీవద్ద డబ్బులే ఉంటే ప్రతి సచివాలయంలో 15 నుంచి 20 మంది సిబ్బంది ఉన్నారని వారితో పెన్షన్లను పంపిణీ చేయవచ్చని తెలిపారు. పేదలకు పంపిణీ చేసే పెన్షన్ల విషయంలో టీడీపి పార్టీ ఏ రోజు వ్యతిరేకం కాదని అన్నారు. మీ ప్రభుత్వంలో 3000 రూపాయలు పెన్షన్ 250 రూపాయలు తో దశల వారిగా పెంచి ఇచ్చారని. రాష్ట్రంలో టీడీపి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే 3000 రూపాయల పెన్షన్ ను మా అధినేత చంద్రబాబు నాయుడు 4000 రూపాయలు చేస్తామని ప్రకటించినట్లు గుర్తు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కడప జిల్లా అధ్యక్షులు కేఎన్ రాజు మాట్లాడుతూ గతంలో పులివెందుల నియోజకవర్గంలో పెద్దకూడాల గ్రామంలో దళిత మహిళ హత్య గావింపబడితే ఆ మహిళ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పోరాడేందుకు వచ్చిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగని అడ్డుకున్న చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా మండలాలలో ఉన్న ఎమ్మార్పీఎస్ కమిటీల ద్వారా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఎన్డీఏ కూటమిలోని అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కే మాతయ్య, వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు ఏ చిన్న సుబ్బయ్య, లక్ష్మీదేవి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20 మద్యం సీసాలు స్వాధీనం- కేసు నమోదు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్. చిరంజీవి కి వచ్చిన సమాచారము మేరకు సిఐ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఏ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బంది తో కలిసి సీతారామపురం క్రాస్ రోడ్డు వద్ద వాహనములను తనిఖీ చేస్తూ ఉండగా, పెద్ద యరసాల గ్రామానికి చెందిన ఎర్రం శెట్టి సుబ్రహ్మణ్యం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా 20 మద్యం బాటిల్స్ ను తీసుకొని వెళుతూ ఉండగా అతనిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## మదనపల్లిలో అణు వణువు సోదాలు



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ :మదనపల్లిలో స్పెషల్ పార్టీ పోలీసులు అణువణువు సోదాలు నిర్వహిస్తున్నారు. రేపు అనగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మదనపల్లి ఇస్తిమా గ్రౌండ్లో సిద్ధం సభ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరై ప్రజలకు దిశ నిర్దేశం ఇవ్వ నున్నారు. ఈ నేపథ్యంలో మదనపల్లిలో ఎక్కడ గాని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో డిఎస్పి ప్రసాద్ రెడ్డి, పారా మిలటరీ సిబ్బంది అణువణువు సోదాలు జరిపి గాలింపు చర్యలు చేపట్టారు. కొందరు పోలీసులు మఫ్టీలో లాడ్జిలు, బస్టాండ్లు, వీధిలలో రహస్యంగా సోదాలు, తనిఖీలు చేపట్టి వివరాలను సేకరించి ఇంటలిజెన్స్ విభాగానికి చేరవేస్తున్నారు. ఈ క్రమంలోనే, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, పారా మిలటరీ సిబ్బంది సోమవారం సాయంత్రం నుంచి రాత్రి11.30 గంటల వరకు అణువణువు గాలిస్తున్నట్లు తెలిపారు. స్థానిక వన్ టౌన్ టూ టౌన్ రూరల్ పోలీసులు వాహనాలు మదనపల్లి బెంగళూరు, ముంబై టు చెన్నై, తిరుపతి, మదనపల్లి రోడ్డు లను జల్లెడ పట్టారు. అలాగే జిల్లా ఆసుపత్రిలో తనిఖీ చేసి అనువణువు గాలించారు.

## మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి... నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు గాల్లోకి...



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు టిడిపి కార్యాలయంలో సోమవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు టీడీపీ పించన్లు పంపిణీ అడ్డుకుంటుంది అనే అవాస్తవ ప్రచారాలు కక్షపూరితమని ఫించన్లు వాలంటీర్ల చేత పంపిణీ చేయించకూడదు అని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు ఫీంచన్లు పంపిణీ చేయాలనీ ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. టీడీపీ ఫీంచన్లు పంపిణీ ఎన్నడూ అడ్డుకోదని ఈ విషయం ప్రతి అవ్వా తాత గమనించాలి అన్నారు. వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మకండి అని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి అవ్వా తాత కు 3 వ తేదీ లోపు ఫించన్లు అందుతాయి అని అలాగే రానున్నది టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి అవ్వా తాతకు ఒకటవ తేదీన ఫించన్లు అందజేస్తాం అని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రచారానికి వస్తున్నారని గతంలో 2017లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు. హంద్రీనివా కాలువ ద్వార ప్రతి చెరువుకు నీళ్ళు ఇస్తామన్న హామీ నెరవేర్చలేదు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాను అని చెప్పారు. కానీ ఏ ఒక్క రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేదు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తానని, వేరుశనగ,టమాటా,చెరకు,మామిడి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎలా వస్తావని ధరల స్థిరికరణ చేసి రైతాంగాన్ని ఆదుకుం టామని ఇచ్చిన మాట తప్పి ఎందుకు వస్తున్నావని అన్నారు. ఈ సారి ఏ మోస పూరిత వాగ్దానాలు చేస్తావని, తంబళ్లపల్లి ప్రజలను మళ్ళీ అమలు కాని హామిలతో మోసం చేస్తావా అంటూ ప్రశ్నించారు. ఇక మీ అరాచక పాలన ముగిసిందని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలిపారు.

## రామాలయంలో తిధి మహోత్సవం

చెన్నూరు, మేజర్‌న్యూస్ :అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం( ఇస్కాన్) కొండపేట రామాలయంలో కలియుగ పావన గౌర హరి ఆవిర్భావ తిథి మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుండి గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. సంకీర్తన చేస్తూ కొండపేట పురవీధుల గుండా కొనసాగించారు. 6 గంటల 40 నిమిషాలకు మహా శంఖాభిషేకం. మహా పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తుల హాజరయ్యారు. అనంతరం భగవద్గీత ప్రవచనం నిర్వహించి గౌర హారతి భక్తులకు అందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ భక్తులకు అందించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యం

### కడప ఎం.పి. వైఎస్ అవినాష్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేదలకు మంచి జరుగుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డిలు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రహ్మంగారిమఠంలోని ప్రభునగర్, వీరనారాయణపురం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి పురవీధుల గుండా పాతూరు, కొత్తూరు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించా ఈ ప్రచారానికి భారీగా హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్లలో పాలంలో వైఎస్ఆర్సిపి ప్రజలకు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. జరగబోవు సావిత్రి ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించాలని, మీ మద్దతు కావాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ప్రజల సంక్షేమ అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి మరొకసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. మీ నిండు దీవెనలు జగన్మోహన్ రెడ్డికి అందించాలని కోరారు. వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఒకటవ తేదీ ఉదయం ఇంటి వద్దకే పింఛన్లు అందించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే సుమారు 150 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలోకి వైయస్ అవినాష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ గోవిందరెడ్డి, తిరుపాల రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షుడు రత్న కుమార్ యాదవ్, గండి క్షేత్రం చైర్మన్ తేజ ఉమాపతి భాస్కర్, సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మన్యం శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామయ్య, ఆవుల దస్తగిరి, తిప్పన, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని ఆదరించండి

### సీకే దీన్నే జడ్పీటీసీ నరేన్ రామాంజుల రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేయుచున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ కమలాపురం శాసనసభ అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి తనయులు సీకే దీన్నే జడ్పీటీసీ పి.నరేన్ రామాం జులరెడ్డి ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ ప్రజలను కోరారు.సోమవారం మండ లంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో తన తండ్రి పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామానికి విచ్చేసిన నరేన్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి దుశాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి కుల,మతాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అందాలంటే ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని కాబట్టి అబద్దపు హామీలను నమ్మి మోసపోకుండా అందరూ ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మరో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. దుగ్గనపల్లిలోని చర్చిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ సురేష్ యాదవ్, జి.ఎన్.భాస్కర్ రెడ్డి, అర్వి ఎస్అర్, మధుసూదన్ రెడ్డి, అర్ఎస్అర్ చిన్నా, రఘురామి రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, అల్లి శ్రీరామ్ మూర్తి, తుంగ చంద్రశేఖర్ యాదవ్, నరసయ్య యాదవ్, పి.సి కేశవ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,నిత్యపూజయ్య,కళ్యాణ్, కృష్ణ, రవిరెడ్డి, నిరంజన్ రెడ్డి, భూమా శ్రీనివాసులు,కిషోర్,ఆయా స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింను మరోసారి మభ్య పెట్టడానికే మదనపల్లెకు సీఎం జగన్ పర్యటన

### చంద్రబాబు ప్రజాగళం జయప్రదంతో వైకాపాకు నిద్ర పట్టడం లేదు

### విమర్శలు గుప్పించిన టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు



మదనపల్లె, మేజర్‌న్యూస్: హామీల అమలు చేయడంలో వైకాపా నమ్మక ద్రోహం చేసిందని టిడిపి ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ. మస్తాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీలు ఆరోపించారు.సోమవారం స్థానిక టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సి.ఎం ఇచ్చిన హామీల అమలుకు నిధులు విడుదల చేయించడంలో ఎందుకు చొరవ చూపలేదని నిలదీశారు. మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఏడాదిలో రెండవ పర్యాయం మదనపల్లికి వస్తున్న ముఖ్యమంత్రి 600 కోట్ల రూపాయలు నిధులు ఇస్తామని చెప్పిన,అ నిధులు విడుదల చేసిన దాఖలాలు ఎక్కడా లేవని ఎద్దేవా చేశారు.వాటర్ గ్రిడ్ పథకానికి, పట్టణంలో వంతెనల నిర్మాణానికి, మసీదు అభివృద్ధికి ఇస్తామన్న నిధుల్లో ఇప్పటి వరకు ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి మదనపల్లి ప్రజలకు నమ్మక ద్రోహం చేయడానికి వస్తున్న నేపథ్యంలో ప్రజలను మేల్కొల్పడానికే తాము విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.మదనపల్లి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలుగా షాజహాన్ బాషా అండగా ఉంటారని ప్రకటించారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహబూబ్ ఖాన్,బావాజాన్, దాదు, ఇంతియాజ్, గౌస్, అన్వర్, సాజిద్, ఆరిఫ్, రసూల్, నజీర్, షమీవుల్లా, హసీనా, మస్తాన్ వల్లి, అజీమ్, జాబిర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బుక్కన శివశంకరయ్య మృతికి రెడ్యం సోదరులు సంతాపం



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం, దుంపల గట్టు బీసీ కాలనీకి చెందిన బుక్కన శివ శంకరయ్య (36) పెట్టిన పైరు, కౌలు పైరు సైతం చేతికి అందక పోవడంతో ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధకరం అని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తీవ్ర ఆవేదన చెందారు. రైతు బుక్కన శివ శంకరయ్య పెట్టిన పైరు దెబ్బతినడం తో పురుగుల మందు తాగి కడప నగరంలోని రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం సాయంత్రం దుంపలగట్టు లోని వారి స్వగృహంలో శివ శంకరయ్య మృతదేహం పై రెడ్య%శీ% సోదరులు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం వ్యక్త పరిచారు. వారి కుటుంబం సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అంత్యక్రియాల్లో పాల్గొని సంఘీ భావం ప్రకటించారు. అతి చిన్న వయసులో ఇద్దరు చిన్న వయసు పిల్లలు ఉన్న శివ శంకరయ్య మృతి ప్రతి ఒక్కరిని కలిచి వేసిందని, రైతు కుటుంబాన్ని కలెక్టర్ ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై ఎంపీ అవినాష్ రెడ్డి గారికి ఎమ్మెల్యే రఘురామి రెడ్డి గారి దృష్టికి తెస్తామని రెడ్యం సోదరులు తెలిపారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణ జరిపి ఆదుకోవాలని రెడ్యం సోదరులు విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరిక



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ : వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మాజీ ఐదవ వార్డు కౌన్సిలర్ గంజిగుంట రామలక్ష్మ గంజిగుంట, ఇందిరా గంజికుంట, గోవిందు గంజిగుంట, బాలగోవిందు వారు అనుచరులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు సోమవారం వారి అనుచరులతో కలిసి వారు మాట్లాడుతూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటుందని ఆ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మా కుటుంబాలకు విధేయుడుగా ఉంటూ అన్ని రకాలుగా మా కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని ఆయన మాట కాదనలేక వైఎస్ఆర్ పార్టీ అలాగే వైఎస్ఆర్ పార్టీ ఈ ఐదు సంవత్సరాల్లో చేసే అభివృద్ధిని చూసి పార్టీలో చేరామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో నియోజవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ చైర్మన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, బడి గింజల చంద్రమౌళి, మహేశ్వర్ రెడ్డి, ముత్యాల రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ శివమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి సమస్యను గుర్తించి పరిష్కారం చూపించాలి

### డ్రామా పిడి మద్దిలేటి



రామాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సి మద్దిలేటి అన్నారు సోమవారం ఆయన మండల కేంద్రమైన రామాపురంలోని మండల పరిషత్ భవనంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వేసవికాలం వచ్చిన దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు ఉపాధి హామీకి సంబంధించిన అధికారులు నీటిపారుదల శాఖకు సంబంధించిన అధికారులు సమన్వయంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి నీటి సమస్య లేకుండా చూడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు ఉన్న నీటిని సద్వినియోగం చేసుకొని ఎలా ఏర్పాట్లు చేయాలని అలాగే నీటి సదుపాయం లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఏ పీ ఓ సురేంద్ర నాథ్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు

## ఇంటింటి ప్రచారంలో టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం మేజర్‌న్యూస్ : సోమవారం రోజు సాయంత్రం నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం కేశపురం గ్రామంలో ముండ్ల వారి కోటా,రెడ్డివారి పల్లెలో లిరాయచోటి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత, సోదరి శ్రీలత,కుమార్తె వైష్ణవిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారికి పూలతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు ఇచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్లే రాచమల్లుకు గుణపాఠం చెబుతారు

## టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: భూకబ్జాలు, మట్కా బిజినెస్, గుట్కా వ్యాపారము చేసి ఉంటే తనకు ప్రొద్దుటూరు ఓటర్లు ఓటు వేయొద్దని ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రకటించినట్లే ఓటు వేయకుండా ప్రొద్దుటూరు ఓటర్లు బుద్ధి చెప్తారని, గుణపాఠం నేర్పిస్తారని మాజీ శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వీడియోతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు, ప్రతి వీధికి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అక్రమ దందాలు తెలుసని అన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన అన్న కిరణ్ రెడ్డి అక్రమంగా వెయ్యికోట్ల సంపాదన కూడ పెట్టుకుంటే, రాచమల్లు బావ మరిది బంగారు రెడ్డి 250 కోట్లు అక్రమంగా సంపాదిన మూట కట్టుకున్నారు అన్నారు .వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వంద కోట్లు అక్రమంగా సంపాదించారు అంటేనే ఎమ్మెల్యే రాచమల్లు అవినీతి దందా ఎంత ఉందో తెలుస్తుంది అన్నారు.ఇదంతా ప్రజల నుంచి అక్రమంగా దోచుకున్న డబ్బే అన్నారు. గుట్కా తీసుకుని,అమ్మిస్తు ప్రజల ఆరోగ్యంతో ఎమ్మెల్యే ఆట్లాడుకుంటున్నాడని విమర్శించారు. విదేశాలకు ప్రత్యేక విమానాల్లో క్రికెట్ జూదగాల్లను తీసుకువెళ్లిన ఘన చరిత్ర నీది కాదా ఆని ప్రశ్నించారు. దొంగ నోట్లు మారుస్తూ పరాయి రాష్ట్రంలో పట్టుబడిన మహిళ నీ అనుచరురాలు కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు దొంగతనంగా మార్చుకున్నది నీ మనుసులు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలలో ఎదుర్కోవడం చేతకాక తన వయసు గురించి మాట్లాడం హాస్యాస్పదమన్నారు. రాజకీయాల్లో రిటైర్మెంట్లు ఉండవని, వ్యక్తిగతంగా ఎవరికి వాళ్లు మానుకోవాలి కానీ వయసుతో సంబంధం లేదని అన్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు తన మీద నమ్మకంతో తనకు టికెట్ ఇచ్చారని నీవు ఇప్పించలేదని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజల్లో తనకున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవాకులు, చెవాకులు పేలుస్తాడని అన్నారు. రాచమల్లుకు ఓటు వేయకుండా ప్రొద్దుటూరు ఓటర్లు తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తారని అప్పుడు రాచమల్లుకు బుద్ధి వస్తుందని అన్నారు. ఈ సమావేశం లో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్,మున్నా, గంటా సాల వెంకటేశ్వర్లు, కొర్రపాడు రామచంద్రా రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.

# అతనే అభ్యర్థి అయితే గెలుపు సాధ్యం

చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోడూరు రాజకీయాలు



చక్క దిద్దుతారో లేదో తెలియదు కానీ కోడూరు రాజకీయాలలో అపరిమితమైన ప్రేమ విమానాలు పార్టీ పట్ల నిరంతర విధేయత పార్టీఅభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా వివిధ మార్గాల ద్వారా సాంస్కృతిక కథల ద్వారాను నాటికల ద్వారాను తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అభివృద్ధిలో తన వంతు పాత్ర అద్భుతంగా పోషిస్తున్న నరసింహ ప్రసాద్ సమర్థవంతమైన నాయకత్వం ఆయనకు సొంతం గత పది సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా ముందుకు రావడం ఆయన వంతు అయినది వైఎస్ఆర్సిపి అభ్యర్థికి ధీటైన ప్రత్యర్థి అంటే నరసింహ ప్రసాద్ అనే మాట కోడూరు ప్రజల మాట రాష్ట్రవ్యాప్తంగా నరసింహ ప్రసాద్ సేవలు ఉపయోగించు కుంటున్న పార్టీ కోడూరు వరకు వచ్చేటప్పటికి నరసింహ ప్రసాద్ పనికి రాకుండా పోతున్నాడేమో అర్థం కావడం లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు చర్చించుకుంటున్నారు విద్యా వంతుడు మామ ద్వారా రాజకీయాలను వారసత్వంగా తెచ్చుకున్న వ్యక్తి తన తండ్రి పుల్లయ్య ప్రజలకు చేసిన సేవలు కూడా ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి కోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయి నాయకుడిగా తనను తాను చక్కదిద్దు కున్న విధానం రాష్ట్ర నాయకత్వం ప్రశంసలకు పాత్రుడైనాడు దురదృష్టం అలాంటి వ్యక్తిని పార్టీ గుర్తించకపోవడం నిజంగా ఓటమి ని తెచ్చుకున్నట్లేనని ప్రజల అభిప్రాయం ఒక అభ్యర్థికి ఉండవలసిన అన్ని లక్షణాలు నరసింహ ప్రసాద్కు పుష్కలంగా ఉన్నాయని ఖచ్చితంగా నరసింహ ప్రసాద్ అయితేనే విజయం సాధిస్తుందని ధీమా కార్యకర్తలలో స్పష్టంగా ఉంది అలాంటి వ్యక్తికి శాసనసభ సభ్యుడిగా పోటీ చేయవలసి నా అవసరం ఉంది అని కానీ స్థానిక కోడూరు నాయకులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు అర్థం కాని పరిస్థితిలో తెలుగుదేశం కేడర్ ఉంది అనడంలో సందేహమే లేదని ప్రజలు చర్చించు కుంటున్నారు ఏది ఏమైనాప్పటికీ తెలుగుదేశం పార్టీ కోడూరులో విజయ దుందుభి మోగించాలంటే నరసింహ ప్రసాద్ శాసనసభకు పోటీ చేస్తేనే సాధ్యమవుతుందని మరి ఎవరైనా సరే వైసిపి విజయం నల్లేరు పైన నడకనని ప్రజలు చర్చించుకుంటున్నారు

# వైసిపి వీడి టిడిపిలోకి చేరిక



మైదుకూరు, మేజర్‌న్యూస్: చాపాడు సింగిల్విండో ఛైర్మన్ వేమారెడ్డి తెలుగుదేశం పార్టీకి చేరిక తో ఏకపక్షమైన పెద్ద గులువలూరు గ్రామం మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం పెద్ద గులువలూరు గ్రామ పంచాయతీ పెద్ద గులువలూరు గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలగిరి వేమారెడ్డి, పాలగిరి వీరారెడ్డి, బాలగిరి మధుసూదన్ రెడ్డి, ముదిరెడ్డి ఖాదర్ రెడ్డి, గడికోట రత్నాకర్ రెడ్డి, గడికోట చిన్న సుబ్బారెడ్డి, నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, దేవగుడి జనార్ధన్ రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, మరియు వారి అనుచర వర్గం పెద్ద గులువలూరు లో ఎన్డీఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, బోరెడ్డి వెంకటరమణారెడ్డి, లక్ష్మిరెడ్డి, భీమయ్య, జనసేన మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా, బిజెపి ఇన్చార్జ్ మాచ నూరు సుబ్బరాయుడు, మండల మాజీ ఎంపీపీ ద్వారశాల గురివిరెడ్డి, మైదుకూరు మండలం మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గోవింద్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, పొలిమేర రవీంద్రారెడ్డి, బి.ఎన్ శ్రీనివాసులు. మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అందుబాటులో ఉంటాం

## చమర్తి జగన్ మోహన్ రాజు



వీరబల్లి. మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు అండగా ఉంటామని అలాగే అధిష్ఠానం బలపరిచిన సుగవాసి బాల సుబ్రమణ్యంను అత్యంత మెజారిటీతో గెలిపించాలని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. సోమ వారం మండల సీనియర్ నాయకుడు ఎర్రపురెడ్డి సురేందర్ రెడ్డి, భాను గోపాల్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వక పోయినా తన ఏనాడు బాధపడలేదని ఒక కార్యకర్తగా ప్రజలకు అందుబాటులో ఉంటానని మండలం లోని కార్యకర్తలను తాను ఆదుకుంటానని తెలిపారు. పార్టీ అధికారం లో లేకపోయినా తనను వెన్నంటి నడిచిన ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని తెలిపారు కష్టకాలంలో పార్టీకి సేవ చేసిన ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం రాకపోయినా ఒకపక్క రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతున్న ఎన్నో రకాలుగా కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్న తనను నమ్మి తాను వెంటనే నడిచిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో తమకు అండగా ఉన్న ఎన్నో గ్రామాలకు త్రాగునీటి వసతికి ఇబ్బందులకు గురిచేసినా సిమెంట్ రోడ్లు వేయకపోయినా అటువంటి సందర్భంలో కూడా తమ వంతు సహాయం చేశామని తెలిపారు టిడిపి జాతీయ నాయకుడు చంద్రబాబు ఆదేశానుసారం తమ పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ సూచించిన వ్యక్తికే తన మద్దతు ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వంలో మండలాన్ని మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్ రాజు టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డెప్ప రెడ్డి శ్రీధర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఎంపీపీ శేఖర్ యాదవ్ -గడప గడప ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:స్థానిక రూరల్ పరిధిలో సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వర్ రెడ్డి నగర్ నందు 1వ ఎంపీటీసీ 2వ ఎంపీటీసీ పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరియు వారి సతీమణి, రాచమల్లు రమాదేవి గడప గడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ ప్రశాంతి, ఉప సర్పంచ్ మార్తాల కృష్ణ రెడ్డి, 1 వ ఎంపీటీసీ గోటూరు బాల గురమ్మ, వైయస్ఆర్సీపీ నాయకులు గోటూరు వెంకటేష్, 2 వ ఎంపీటీసీ పళ్ళ లక్ష్మి దేవి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, మాజీ సర్పంచ్ మోతుకూరి సుబ్బారావు , ఎక్స్ ఎంపీటీసీ సెల్లు సుబ్బయ్య, అడ్వకేట్ సుబ్బయ్య, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు. సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వర్ రెడ్డి నగర్ ప్రజలు..ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు.. సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వర్ రెడ్డి నగర్ లో రాచ మల్లు శివ ప్రసాద్ రెడ్డి మరొకసారి తనను ఎమ్మెల్యేగా , ఎంపీగా అవినాష్ రెడ్డి కి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పించాలని, మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని ,ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించడం జరిగింది..

# సూర్య దినపత్రిక వార్తకు స్పందన




చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ కార్యాలయాల ముందు కంపు పట్టించుకోని అధికారులు అనే శీర్షికన వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే వార్త వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ముందు శుభ్రం చేయడం జరిగింది అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ముందు భాగాన మరియు క్వార్టర్స్ ముందుభాగాన పూర్తిగా శుభ్రం చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సమాజసేవకులు మాట్లాడుతూ సూర్య పత్రిక సమస్యలను వెలికితీయడంలో అద్భుతంగా పాత్ర పోషిస్తుందని సూర్య పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సచివాలయ సిబ్బందిచే వారి ఇళ్ల వద్దే పెన్షన్ పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు. సోమవారం వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులను సచివాలయాల వద్దకు వచ్చి పెన్షన్ తీసుకోవాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు శోచనీయమని, చేతకానితనమన్నారు. రాష్ట్రంలో దాదాపు 65,92,100 వేల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1,35,000 వేల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఒక్కోక్క సచివాలయ సిబ్బంది 49 మంది లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయవచ్చని లేదా బటన్ నొక్కి ఒకేసారి పెన్షన్ లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు పడేవిధంగా చేయవచ్చన్నారు. అయితే సచివాలయాల వద్దకే వచ్చి పెన్షన్ తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

### డిమాండ్ నోటీసులు దుర్మార్గం..

ఐటీ శాఖ కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 270 కోట్లు స్తంభింప చేయడమే కాకుండా, రూ.135 కోట్లు స్వాధీనం చేసుకున్నారని తులసిరెడ్డి మండిపడ్డారు. అలాగే రూ.1823 కోట్లు పెనాల్టీ, వడ్డీ చెల్లించమని డిమాండ్ నోటీసులు ఇవ్వడం.. అదిచాలక మళ్లీ రూ. 1744 కోట్లు డిమాండ్ నోటీసులు పంపించడం దుర్మార్గమన్నారు. నరేంద్ర మోడీకీ ఓటమి భయం పట్టుకుందని, అక్రమమార్గం ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ తో సహా ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై ఆర్థిక మూలలను దెబ్బతీసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా చేయాలని కుట్ర పన్నుతున్నట్లు ఆరోపించారు. ఆదాయ పన్ను శాఖను పనిముట్టుగా ఉపయోగించుకుంటోదని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్యాన్ని బతికించాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు.

# మేమంతా సిద్ధం సభకు ముస్లిం మైనార్టీలు భారీగా తరలిరండి

## అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పిలుపు



మదనపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా సోమవారం సత్యసాయి జిల్లా పర్యటనను పూర్తి చేసుకుని తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండలం సమీపంలో గల చీకటిమానిపల్లి వద్ద రాత్రి బస చేయనుండటంతో అక్కడి ఏర్పాట్లను తంబళ్లపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ రవిచంద్ర రెడ్డి, మాజీ మదనపల్లి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రియాజ్ తదితరులు పర్యవేక్షించారు. కదిరి పట్టణం పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సి.ఎం.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా ముఖ్యమంత్రికి స్థానిక మైనార్టీ నాయకులతో కలసి ఘనస్వాగతం పలికారు. అలాగే ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం మేమంతా సిద్ధం బస్సు యాత్ర వెంట చీకటిమానిపల్లి వద్దకు చేరుకొన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిల ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో సీఎం పాల్గొనే బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి రామ చరితార్థ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని కార్తీక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చదువుతున్న విద్యార్థి రామ చరితార్థ రెడ్డి అనే విద్యార్థి జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఛైర్మన్, ప్రిన్సిపాల్ బాలచంద్రుడు తెలిపారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి 2024-25 సంవత్సరం గాను ఆరవ తరగతి చదువుకొనుటకు విద్యార్థి ఎంపిక అయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల వారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా ముల్లా జానీ.. ?

### త్వరలోనే అభ్యర్థి ఖరారు...!



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముల్లా జానీకి కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయా వర్గాల ద్వారా అందిన సమాచారం. ముస్లిం మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు ఇందులో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రముఖ ముస్లిం మైనార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ నేరుగా సంప్రదింపులు జరుపుతుందని సమాచారం. అందులో భాగంగా జమ్మలమడుగు పట్టణంలో ముస్లిం మైనార్టీ వర్గాలలో మంచి పట్టున్న నేతగా ముల్లా జానీ గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే చర్చలు జరిపినట్లు వినికిడి. అతి త్వరలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముల్లా జానీని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. రాజకీయంగా ముస్లిం మైనారిటీలో బలమైన నేతగా ముల్లా జానకి గుర్తింపు ఉంది. ముల్లా జానీ 2014 మున్సిపల్ ఎన్నికలలో గెలిచి మున్సిపల్ వైస్ ఛైర్మన్ అలాగే 2019లో మున్సిపల్ ఎన్నికలలో కూడా గెలిచి ఒకటో వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం రాజకీయ సమీకరణలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా ఈయనను ప్రకటించే అవకాశం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ ఓటు బ్యాంకును కొల్లగొట్టేందుకు షర్మిల వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇదే జరిగితే వైకాపా సాంప్రదాయ ఓటు బ్యాంకుకు తీవ్ర నష్టం వాటిల్లి ప్రమాదం కనిపిస్తుంది.

# టిడిపి బలోపేతానికి మధుబాబు కృషి

## తెదేపా సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ కితాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి రాటకొండ మధుబాబు నిత్యకృషీవలుడని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కితాబునిచ్చారు. సోమవారం నిమ్మనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాటకొండ మధుబాబు జన్మదిన వేడుకలు టిడిపి,జనసేన నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ వేడుకలకు ఆర్.జె.వెంకటేష్, నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ దారం అనిత, సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం హరిప్రసాద్, అన్వర్ బాషా, నవీన్ చౌదరి, నిరంజన్ నాని, విజయమ్మ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాటకొండ మధుబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.అధికార వైకాపా అరాచకాలను ప్రశ్నించినందుకు 15 అక్రమ కేసులు బనాయించిన ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. కష్టకాలంలో టిడిపి కార్యకర్తలకు ఆయన అండగా నిలిచారని కితాబునిచ్చారు.అనంతరం రాటకొండ మధుబాబు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు విచ్చేసిన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతేకాకుండా త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడం లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

# వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు టిడిపి కుట్ర : ఎమ్మెల్సీ గోవింద రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకే తెలుగుదేశం పార్టీ కుట్ర పన్నిందని, వలంటీర్ వ్యవస్థ లేకపోతే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పోరుమామిళ్ల లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీ తెల్లవారుజామున నుంచే వాలంటీర్లు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కుట్రలో భాగంగానే నిమ్మగడ్డ కోర్టుకు వెళ్లి వాలంటీర్లను విధులకు దూరం చేశారన్నారు. వృద్ధాప్య, వితంతువులు , వికలాంగులు తదితర పింఛన్లు ప్రతి నెల1 వ తేదీ రాకపోతే చాలా ఇబ్బంది పడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిమ్మగడ్డ ఐఏఎస్ అధికారిగా పనిచేశారని, వాలంటీర్లను విధులకు దూరం చేయడం సమంజసం కాదని ఎమ్మెల్సీ తెలిపారు. జగనన్న ప్రభుత్వం అందించే ప్రతి పథకం నేరుగా లబ్ధిదారులకు చేరాలన్న ఉద్దేశంతోనే జగనన్న ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థను తెలుగుదేశం పార్టీ అక్కసుతో అడ్డుకోవడం తగదన్నారు. ఎవరైనా మంచిగా పరిపాలన చేస్తా ఉంటే చంద్రబాబు, టిడిపి నాయకులు జీర్ణించుకోలేరని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల దీవెనలు జగనన్నకే ఉన్నాయని, సిద్ధం, మేమంతా సిద్ధం సభలే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

## డిప్యూటీ సిఎం ఎస్.బి, అంజాద్ భాషా



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా అన్నారు సోమవారం షాలోమ్ ప్రేయర్ హాల్ ను డిప్యూటీ సీఎం సందర్శించారు అక్కడున్న పాస్టర్లను,సంఘ కాపరులను ఆయన కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను గురించి వివరాలు తెలుసుకున్నారు. మీరు ఆధ్యాత్మిక సేవ చేయడంతో పాటు సామాజిక కార్యక్రమాలు కూడా చేయడం అభినందనీయమన్నారు మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని బీదలకు అనాధలకు ఆహారాన్ని పంచిపెట్టడం చలివేంద్రం ద్వార రోడ్డులో వస్తూపోతున్న వారందరికీ కూడా దాహం తీర్చడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. సంస్థ కార్యదర్శి పాస్టర్ డి.వి. ప్రసాద్ రావుతో రాబోతున్న ఎన్నికల్లో విజయం కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. పాస్టర్ల నుంచి వినతులు స్వీకరించారు ఇందులో క సంస్థ ప్రెసిడెంట్ పి.గుర్రప్ప (దాస్) పాస్టర్ సుబుద్ధి, పాస్టర్ అజరయ్య, పాస్టర్ డేవిడ్ థియోపిలాస్, పాస్టర్ జయానందం, పాస్టర్ ఏసుదాస్, పాస్టర్ అజయ్ కిషోర్, మూడో వార్డు కౌన్సిలర్ ప్రమీలమ్మ, భర్త మేసా ప్రసాద్ వైయస్సార్సీపి కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా షేక్ నజీర్ అహ్మద్



కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కడప జిల్లా అధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎం పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా వైఎస్సార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సుల్తాన్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేసేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో ఎంపిగా గెలవాలని ఆశాభావం వ్యక్తంచేశారు నజీర్ అహ్మద్ లాంటి సీనియర్ నాయకులే తమకు ఆదర్శమని చెప్పారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చీఫ్ సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీ, ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ, సీనియర్ నాయకుడు నర్రెడ్డి తులసి రెడ్డి కి సుల్తాన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వీజీగా బాధ్యతలు చేపట్టిన ఫాదర్ బాలరాజుకు సన్మానం



కడప సిటి మేజర్ న్యూస్: కతోలిక మేత్రాసన (వికర్ జనరల్)విజి గా బాధ్యతలు చేపట్టిన ఫాదర్ బాలరాజు ద్వారా సువార్త సేవలు మరింత విస్తారంగా ఉండాలని కోరుతూ శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ కోరారు సోమవారం ఎంపీఎస్ఎస్ఎస్ కార్యాలయంలో ఫాదర్ బాలరాజుకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కడప అపోస్తులిక పాలనాధికారి బిషప్ డాక్టర్ గాలిబాలి తనను మేత్రాసన వీజీగా నియమించినందుకు ఆయనకు, మేత్రాసనానికి కృతజ్ఞుడనని, వారు నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి అయ్యూరి మునెయ్య, ఏలూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమె సేవలు అభినందనీయం సర్పంచ్, ఉపసర్పంచ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు ఫాతిమా పదవీ విరమణ పొందిన సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యనమల సుధాకర్, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవి కుమార్‌లు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఫాతిమా సేవలు అభినందనీయమని అలాగే ఆమె అందరితో కలిసిమెలిసి ఉండేదన్నారు. పదవి విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పనిసరి అన్నారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో శేష జీవితం గడపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో వెంకటసుబ్బయ్య, సీతా వెంకటసుబ్బయ్య, వార్డ్ మెంబర్లు లేత్ మిషన్ షరీఫ్, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, గురయ్యా, షరీఫ్, మనీ, జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్ నరసింహులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మేము ఉండగా ఎవరు అనాథలు కాదు

### మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగులోని నాగులకట్ట వీధిలో నివాసం ఉంటున్న చౌడం నరసింహులు(83) అనే వృద్ధుడు అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమ వారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతి మ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సుబహాన్(ఫౌండేషన్ ప్రెసిడెంట్), మునేంద్ర(టౌన్ వైస్ ప్రెసిడెంట్), నక్క గురు రాజశేఖర్, వెంకట రమణ, కృపా అగ్ని శరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబ ర్లను 91 82972 53484, 91 9182244150. సంప్రదించాలని కోరారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపేష్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గండికోట గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో సోమవారం పాల్గొని టిడిపి పార్లమెంటు అభ్యర్థి భూపేష్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా తొలిసారిగా ఏడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రామన్న రాజ్యం వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ పరిపాలనను ఆదర్శంగా తీసుకొని తమ ఓటు హక్కును తెలుగుదేశం పార్టీకి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పెద్దమ్మ తల్లి దయతో నియోజవర్గంలో ప్రజలు అందరూ చల్లగా ఉండాలని అమ్మవారి దీవెనలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రాయల్, సర్పంచ్ ఈశ్వర్ హరి రాయల్, ప్రసాద్, వినోద్, గురు స్వామి, దామోదర్ రవి, ముని చంద్ర, ప్రతాప్, వెంకట కృష్ణయ్య, ప్రసాదు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

### - ఎంపిడిఓ దివిజ సంపతి

వేంపల్లె మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ దివిజ సంపతి ఆదేశించారు. సోమవారం ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆయా గ్రామాల సచివాలయ కార్యదర్శులు, సర్పంచులతో మాట్లాడారు. ప్రస్తుతం వేసవి రీత్యా మండుతున్న ఎండలు విపరీతంగా పెరిగాయని, దీంతో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## పెన్షన్ పంపిణీ పై సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల సచివాల సిబ్బందికి ఎంపీడీఓ కోటేశ్వరావు ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ పంపిణీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎండల పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పశు పక్షాదులకు నీటి తులం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిడి మురారి, మండలంలోని అన్ని గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి : పుత్తా



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు పుత్తా. నరసింహారెడ్డి కోరారు. సోమవారం కొత్తూరు, సోగలపల్లె, అగ్రహారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సంగటి పెద్ద గంగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ కిషోర్ రెడ్డి, నంది మండలం శ్రీనివాస్ రెడ్డి, తుమ్మలూరు ఈశ్వర్ రెడ్డి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలి : డిఎస్పీ షరీఫ్



కడప క్రైం, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం కడప నగరంలోని వన్ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కంది పాలెం, ఎర్రముక్క పల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ మార్గ్ ప్రధాన రహదారుల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నం దున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు కడప డి.ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి, ఎస్.ఐ రంగ స్వామి , సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్ లో నంబర్ అనలిటిక్స్ అండ్ డేటా సైన్సుపై వర్క్ షాప్



కురబలకోట, మేజర్‌న్యూస్ : ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ స్పాన్సర్ చేసిన మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లెక్చర్ వర్క్‌షాప్‌ను “నంబర్ అనలిటిక్స్ అండ్ డేటా సైన్స్”పై నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి.కంద సామి, రిటైర్డ్ ప్రొఫెసర్,గణిత విభాగం,భారతియార్ విశ్వవిద్యాలయం, కోయంబత్తూరు, తమిళనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమీకృత ప్రపంచంలో ప్రతి సెకనుకు డేటా సమీకరణ జరుగుతోంది. డేటా సైన్స్ అనేది ప్రాథమికంగా అంతర్దృష్టులను అందించడానికి ఈ భారీ డేటాను సరళీకరించడం మరియు వేరు చేసే ప్రక్రియ అని అన్నారు. నెంబర్ సిస్టం అనేది కంప్యూటర్ లోగిక్స్‌కు జతచేయబడి ఉంటుందని, నెంబర్ థియోరిపై విద్యార్థు మరియు అధ్యాపకులు దృష్టిపెట్టాలని అన్నారు. కోడింగ్,ఎనలిటిక్స్,మ్యాథ్స్,స్టాటిస్టిక్స్,డేటా విజువలైజేషన్ వంటివన్నీ ఉద్యోగ పరంగా డేటా సైన్స్ అర్హతగా ఉంటున్నాయని,ఇతర రంగాలతో పోలిస్తే ఈ ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు.ఫ్రెషర్స్ ఈ రంగంలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని,వారు ముందు నుంచే అన్నీ తెలుసుకొని ఉండాలని సంస్థలు కోరకోకపోయినా కొన్ని ముఖ్యమైన విషయాల్లో మాత్రం నాలెడ్జ్ ఉండాలని భావిస్తున్నాయన్నారు.అందుకే డేటా సైన్స్ విభాగంలో ఉద్యోగాలు సంపాదించాలనుకునే వారు కొన్ని ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టుకోవాలి.ప్రస్తుతం,విమానయానం నుండి తయారీ వరకు,రిటైల్ నుండి ఫార్మాస్యూటికల్స్ వరకు,గేమింగ్ నుండి విద్య వరకు,ప్రతి విభాగం దాని లక్ష్యాలను సాధించడానికి సమాచార నిర్ణయాలను తీసుకోవడానికి డేటా సైన్స్‌ను ప్రభావితం చేస్తుందన్నారు.డేటా సైన్స్ దాని విస్తారమైన పరిధి మరియు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌తో భారతదేశంలోని యువత డేటా సైన్స్ పై దృష్టిని మరియు డేటా సైంటిస్టుల కెరీర్ ఎంపికలను అధ్యయనం చేయడం తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,హెడ్ డాక్టర్ శ్రీదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.పద్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిధులు లేక టీడీపీ పై తప్పుడు ప్రచారమా?

- పెన్షన్లు వైసిపి నాటకం ప్రజలు గమనిస్తున్నారు..
- జిల్లా అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వానికి బహిరంగ సవాల్
- టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : ఒకటో తారీఖున అవ్వా తాతలకు ఇవ్వాల్సిన పింఛన్ సొమ్ములతోపాటు ఆరోగ్య శ్రీ కీ ఇవ్వాల్సిన నిధులు 13 వేల కోట్లు మార్చి 16 నుంచి 30వ తారీకు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టేశారని, దీంతో పింఛన్ల సొమ్ము ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవని, అందుకే వైసిపి కొత్త నాటకాలకు తెర తీసిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది,గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులకొరతే కానీ, ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి అడ్డు తగలడం లేదని, వైసిపి ప్రభుత్వం, జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్ల పింఛన్ దారులు,వాలంటీర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అదేవిధంగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఖజానాలో నిధులు లేకనే కదా ఈ నాటకాలు అని ఆయన ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమని,టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు 4000 రూపాయల పింఛను అందిస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. వాలంటీర్లును ప్రజాసేవ కార్యక్రమాలకు కాకుండా వైకాపా ప్రభుత్వం వారిని వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ అధికార దుర్వినియోగం చేశాడని, తద్వారా వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్ గురవుతూ, క్రిమినల్ కేసులు నమోదుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కారుకులయ్యారన్నారు. జగన్ రెడ్డి ఏమ్ సాధించావని జిల్లాకు వస్తున్నావ్, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర ద్వారా మరోసారి జిల్లాకు వస్తున్నారని ఏం సాధించారని, ఏం మొహం పెట్టుకుని జిల్లాలో తిరగడానికి వస్తున్నావో సమాధానం చెప్పాలని జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగి రెండు సంవత్సరాలు గడుస్తున్న స్వయంగా ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి వరద బాధితులకు స్వయంగా ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇస్తానన్న హామీ ఏమైందో చెప్పాలన్నారు. జిల్లాకి రైల్వే లైన్ లేదని, ఒంటిమిట్ట ఎత్తిపోతల పథకం ద్వారా కనీసం చెరువుకు నీటిని కూడా విడుదల చేయలేదన్నారు. అంతేకాకుండా గడచిన ఐదు సంవత్సరాలు రోడ్లపై గుంతలపై తట్టెడు మట్టి వేయలేదన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ తోపాటు ప్రతి జిల్లాకు ఒక విమానాశ్రయాన్ని కడతానని చెప్పిన జగన్ రెడ్డి నేడు రాష్ట్రంలో ఒకటైన ఏర్పాటు చేశావాని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు మాటలతో, తన చేతకానితనాన్ని టిడిపి మీద వేసి ఓట్లు సంపాదించుకోవాలని చూస్తున్నాడని, ఈసారి మాత్రం ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన తెలియజేశారు.

## ఎం.పి. కైన ఎమ్మెల్యే కైనా పోటీకి సిద్ధం

-వివేకానంద రెడ్డిని చంపించింది జగనే
- సొంత చెల్లెలు సైతం సిగ్గు లేదా అని ప్రశ్నిస్తున్నారు
-అదిస్థానం ఏ నిర్ణయం తీసుకున్న సిద్ధం
- మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : పొత్తులో భాగంగా తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కలిసి తీసుకున్న నిరంకారణంగా నిర్ణయం కారణంగా జమ్మలమడుగు బిజెపికి కేటాయించబడిందని ఇప్పటికి చర్చలు సాగుతున్నాయని నిర్ణయం ఫైనల్ అని మాజీ మంత్రి జమ్మలమడుగు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి అన్నారు జగన్మోహన్ రెడ్డి సోమవారం జమ్మలమడుగు బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అలాంటి వ్యక్తికి ఉద్దేశంతోనే మూడు పార్టీలు ఏకమయ్యాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి 175 స్థానాలు గెలుస్తానని అనడం హాస్యాస్పదం అన్నారు. వివేకానంద రెడ్డి హత్యచేయించింది జగనే అన్నారు. సొంత చెల్లెలు షర్మిల ప్రశ్నిస్తున్న వాటికి సమాధానం చెప్పలేక చంద్రబాబు చెల్లెళ్ళను రెచ్చగొడుతున్నన్నారు అని జగన్ ప్రకటించడం హేయమైన చర్య అన్నారు.ఎవరో రెచ్చగొడితే నీ చెల్లెళ్ళు ప్రశ్నిస్తున్నారు అని చెప్పడం జగన్ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. తాను బిజెపిలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉన్నాననీ జమ్మలమడుగు నియోజక వర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, ఎంపిటిసి ఎన్నికల్లో ఎక్కువ గెలిపించుకున్నాను కాబట్టి బిజెపి అధిష్టానం ఈ టికెట్ కేటాయించింది అన్నారు. ఇప్పటికీ చర్చలు జరుగుతున్నాయని ఎన్నికలకు 43 రోజులు వున్నాయి.అధిష్టానం ఆదేశిస్తే కడప పార్లమెంటుకైన పోటీ చేసేందుకు సిద్ధం అన్నారు. భూపేష్, నేను ఇద్దరం రెండు చోట్ల నుంచి పోటీ చేస్తామని అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడు దౌర్జన్యానికి దిగితే ఎంతవరకైనా సిద్ధం అన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో పలువురు వైసిపిలో చేరిక

### స్వాగతం పలికిన సుదర్శన్ రెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీలో నుంచి పలువురు సోమవారం సాయంత్రం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. పుణ్యక్షేత్రమైన వెల్లాలలో సర్పంచ్ జయలక్ష్మి, భర్త కవలకుంట్ల సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో టిడిపి నుంచి వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన సోదరుడు కవలకుంట్ల సూరారెడ్డి కుమ్మరపల్లె గ్రామానికి చెందిన జి రెడ్డి శివ శంకర్ రెడ్డి,నారపురెడ్డి,శేఖర్ రెడ్డి నల్లదిమ్మ సీతారామరెడ్డి తదితరులు వైసిపి కండువాను కప్పుకున్నారు. ముందుగా కుమ్మర పల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు వెంకటరమణ కుమారుని పరామర్శించారు.అనంతరం మురళి స్వగృహానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత కొత్త వారు కలిసి వచ్చే ఎన్నికల్లో వైసీపీ జెండాను ఎగరవేయాలి అన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి, సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, గోపాయ పల్లె సర్పంచ్ జీ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, కానాల బలరామిరెడ్డి భాస్కర్ రెడ్డి రవి విజయ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖాజీపేట మేజర్‌న్యూస్: కడప సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని వినియోగదారులు గమనించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు కడపలోని 220 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్‌లో మైదుకూరుకి వచ్చే 220 కె.వి. ఫీడర్‌కు మంగళవారం , బుధవారం లలో మరమ్మత్తులు చేపట్టనున్నారు. ఈ మరమ్మత్తుల కారణంగా మైదుకూరు, ఖాజీపేట, వనిపెంట విద్యుత్ నియోగదారులకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులరెడ్డి కోరారు.

## కాంగ్రెస్ పార్టీ పులివెందుల అభ్యర్థి వేలూరేనా?



పులివెందుల, మేజర్‌న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా వేలూరేనా? ఎందుకంటే గత దశాబ్ద కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి వేలూరు శ్రీనివాసరెడ్డి ఎనలేని సేవలను అందిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై వేలూరు శ్రీనివాసరెడ్డి నే కాంగ్రెస్ పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపింది. కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ ను విభజించి ఆంధ్రప్రదేశ్ లో మనుగడనే కోల్పోయిన విషయం అందరికీ విధితమే, అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి పులివెందులలో ఒక్క కార్యకర్త కూడా లేకుండా పోయిన సమయంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి కార్యకర్తలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పునర్వైభవం తెచ్చిన వ్యక్తిగా అయన గుర్తింపు పొందారు. అప్పట్లో రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి పులివెందుల కంచుకోటలా ఉండిపోయింది .అయితే ఆయన మరణానంతరం ఆయన తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి పులివెందులలోని ప్రజలందరినీ తన వైపు తిప్పుకోవడం తెలిసిన విషయమే అటువంటి సమయంలో పులివెందులలో కాంగ్రెస్ పార్టీ గేటుకు తాళాలు తీసేవారు కూడా లేకుండా పోయారు. దీంతో పాడు పడిన బంగాళా గా పార్టీ కార్యాలయం ఉండిపోయింది. అటువంటి తరుణంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వేలూరు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రూపురేఖలు తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ తరపున కార్యకలాపాలు కొనసాగించారు. కొన్ని సంవత్సరాల పాటు కాంగ్రెస్ వైపు ప్రజలు కన్నెత్తి చూడని సమయంలో కూడా యువకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ వైపు పులివెందుల ప్రజలు చూసేలా పనిచేశారు. కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్తే సహాయ పడే వ్యక్తులు ఉంటారు అని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం ఉదయం సాయంత్రం సమయాలలో కార్యాలయానికి వెళ్లి ప్రజల కోసం వేలూరు శ్రీనివాసరెడ్డి పనిచేశారు. పులివెందుల కాంగ్రెస్ అంటే వేలూరు, వేలూరు అంటే కాంగ్రెస్ అనేంతలా ప్రజల మన్ననలు పొందారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తరపున పులివెందులలో ప్రతిపక్షంగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రత్యక్షంగా ప్రజల కోసం వేలూరు శ్రీనివాసరెడ్డి పాటుపడుతూ ఉన్నారు. అటువంటి శ్రీనివాస రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అసెంబ్లీ అభ్యర్థిగా మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పై పోటీకి నిలుపుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీకి వేలూరు శ్రీనివాసరెడ్డి సేవలు అందించారు. అటువంటి వ్యక్తిని బరిలో నిలపడం సమంజసమే అని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ తరపున వేలూరు శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు

## టిడిపిని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రామాపురం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి తమను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీలోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేసి అనంతరం హసనాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు వసంత వాండ్లపల్లి చీకటి వాండ్లపల్లి. ఎరింగి వాండ్లపల్లి. హరిజనవాడ. హసనాపురం. పప్పిరెడ్డి గారి పల్లి. గొల్లపల్లి గ్రామాల్లో సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయనకు పూలమాలలతో మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గొల్లపల్లిలో టిడిపి నాయకుడు పప్పి రెడ్డి హరినాథ్. రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇరుగుల్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారంలో తాను రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తమను గెలిపిస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**పలు కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక.**

మండలంలోని హసనాపురం గ్రామంలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి హరినాద్ రెడ్డి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ ఇరగం రెడ్డితో పాటు చీకటి వాండ్లపల్లి. పప్పి రెడ్డి గారి పల్లి. గొల్లపల్లి. హసనాపురం. గ్రామాల్లో వైసీపీ నుంచి 10 కుటుంబాల నాయకులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి .టిడిపి నాయకులు పపిరెడ్డి హరినాద్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పరమేశ్వర రెడ్డి గంగన్న నాయుడు. రమేష్ నాయుడు. నరసింహారెడ్డి. రామాంజనేయరెడ్డి. అల్లా బకాష్. పెంచల్ రెడ్డి. ద్వారకానాథ్ రెడ్డి. రమేష్ రెడ్డి .విజయభాస్కర్ రెడ్డి. గంగిరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఓపెన్ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ లో ఏపీకి కాంస్య పతకం

**సత్తాచాటిన మదనపల్లి క్రీడాకారుడు వై.హనీష్**
**అభినందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : 2024 - 2025 సంవత్సరానికిగాను జరుతున్న 6వ ఆల్ ఇండియా ఓపెన్ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో టీమ్ ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్ కాంస్య పతకం సాధించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం భారతదేశంలో గల ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలోని ఇండస్ వ్యాలీ స్కూల్‌లో పోటీలు కొనసాగాయి. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌తో సహా 14 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టులో వై.హషన్,వై.హనీష్,ఎం.శృతి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు పోటీలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ ఈవెంట్‌లో భాగంగా రాష్ట్రం కాంస్య పతకం దక్కించుకోగా,12 ఏళ్లలోపు వ్యక్తిగత బాలుర విభాగంలో వై.హనీష్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. 50 ఏళ్ల పైబడిన పురుషుల విభాగంలో మణిగే భాస్కర్ నాయుడు రజత పతకం సాధించడం జరిగింది. ఈ సందర్బంగా మదనపల్లి పట్టణంలోని పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రముఖులు జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభను చాటి,పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో మదనపల్లికి పేరు తీసుకురావడానికి కృషి చేస్తున్న జాతీయ స్థాయి క్రీడాకారుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిగె భాస్కర్ నాయుడు స్ఫూర్తిని, ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా మణిగె భాస్కర్ నాయుడు మాట్లాడుతూ క్రాస్మింటన్ నేర్చుకోవాలనే ఆసక్తి వున్న వారు 9441129992 నంబర్‌ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. క్రాస్మింటన్ లో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం తో పాటు రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా శిక్షణ అందిస్తామన్నారు.

# మేమంతా సిద్ధం సభకు సర్వం సన్నద్ధం

**ఏర్పాట్లు అద్భుతమని ఎంపీ మిథున్ రెడ్డి కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : నేడు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,టిప్పు సుల్తాన్ మైదానంలో నిర్వహించ తలపెట్టిన మేమంతా సిద్ధం సభకు సర్వం సిద్ధమైందని,సభ ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కితాబునిచ్చారు. సోమవారం సభకు సంబంధించిన ఏర్పాట్లను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,జడ్పిటిసి ఉదయ్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి,నూర్ అజాం,జేసిఎస్ ఇన్చార్జిలు అనంత ముని శేఖర్, బాబాజాన్, నాగరాజు,యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,తట్టి నాగరాజ రెడ్డి,గుడి రామాంజులు,కౌన్సిలర్లు బిఏ ఖాజా,రహీం తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. నేడు అనగా మంగళవారం మదనపల్లిలో మేమంతా సిద్ధం సభ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైకాపా నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించామన్నారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరు సభను దిగ్విజయం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# వాల్మీకిబోయలకు సీఎం జగన్ ఇచ్చిన హామీ ఏమైంది..?

**- ఎస్టీ తీర్మానం సిఫారసును శ్వేతపత్రంగా విడుదల చేయండి**
**- వీఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు డిమాండ్**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాల వాల్మీకి, బోయలకు ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ హామీ ఏమైందో చెప్పండి సీఎం జగన్‌రెడ్డి గారూ..!, అసెంబ్లీలో తీర్మానం చేసిన వాల్మీకిబోయల గిరిజన రిజర్వేషన్ తీర్మానం సిఫారుసును శ్వేతపత్రం రూపంలో విడుదల చేయాలని ఏపీ వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పొదల నరసింహులు డిమాండ్ చేశారు. స్థానిక చిత్తూరుబస్టాండ్ బేబీవెల్‌కమ్ హోమ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పొదల నరసింహులు మాట్లాడారు. మాటిచ్చి,మోసం చేసిన సీఎం జగన్ వాల్మీకిబోయలను ఓట్లు అడిగే నైతికహక్కు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సుబ్రమణ్యం కమీషన్,టీడీపీ ప్రభుత్వంలో సత్యపాల్ కమీషన్ నివేధికల ఆధారంగా సీఎం జగన్ ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ శ్యామూల్ ఆనందకుమార్‌ను నియమించారు. కోస్తాలోని శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో గిరిజనులుగా కొనసాగుతున్న వాల్మీకిబోయల స్థితిగతులు,నాటి మద్రాస్ రాష్ట్రం,తర్వాత ఆంధ్రరాష్ట్రంలో కొనసాగిన చిత్తూరు,అనంతపురం,కడప,కర్నూలు జిల్లాల వాల్మీకిబోయల స్థితిగతులపై అధ్యయనం చేశారన్నారు. అంతే కాకుండా కర్నాటకలో ఎస్టీలుగా,తమిళనాడులో ఎస్సీలుగా కొనసాగుతున్న వాల్మీకిబోయలతో రాయలసీమ జిల్లాలోని వాల్మీకి, బోయలు అత్యధికంగా బంధుత్వం,సత్సంబంధాలు కలిగివున్నాయని నిగ్గుతేల్చారన్నారు. రాష్ట్రంలో 22 మంది వైసీపీ లోక్‌సభ ఎంపీలు,ఇద్దరు రాజ్యసభ సభ్యులు ఉన్నప్పటికీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయలేక పోయారో ముందుగా వాల్మీకిబోయలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి మోసం చేయడానికి సీఎం జగన్ కుట్రలు కుతంత్రాలు వాల్మీకిబోయల వద్ద చెల్లవని,అన్నమయ్య జిల్లా మదనపల్లె మేమంతా సిద్ధం బహిరంగ సభకు వాల్మీకిబోయలు ఎవరూ హాజరు కావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు,పట్టణ అధ్యక్షులు కొత్తఉడుం శంకర,జిల్లా కార్యదర్శి మారా కృష్ణమూర్తి,జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్నం శ్రీరాములు,రాష్ట్ర కోశాధికారి విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా పగడాల లక్ష్మీపతి స్వామి జన్మదిన వేడుకలు



మదనపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం, బీ.కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీ, గూగూటి కోన శ్రీశ్రీశ్రీ బండెన్న స్వామి ఆలయ నిర్మాత, ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి జన్మదిన వేడుకలు సోమవారం నిరాడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా మదనపల్లి పట్టణం విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ఆయనను కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ కోసం పగడాల లక్ష్మీపతి స్వామి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. హిందూ పర్వదినాలను గూగూటి కోన బండెన్న స్వామి ఆలయంలో ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ఇక శివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఆరోజున ఏపీతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం పగడాల లక్ష్మీపతి స్వామి అన్ని వసతులు కల్పించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 225 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం అన్నదానం చేస్తూ తన గొప్ప మనసును చాటుకుంటున్నారు. పగడాల లక్ష్మీపతి స్వామి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

# ఏపీలో బిజెపి అనుకూల పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పండి

**కాంగ్రెస్ తొమ్మిది గ్యారెంటీలతో ప్రతి కుటుంబానికి లబ్ధి**
**మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అనేక వాగ్దానాలిచ్చి వాటి అమలును విస్మరించారని, తద్వారా ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయారని కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆరోపించారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మదనపల్లిలో మసీదు అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు నిధులు ఇస్తామని ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రోడ్ల అభివృద్ధికి రూ.30 కోట్లు,మూడు ప్రధాన వంతెనల నిర్మాణానికి రూ.14 కోట్లు,బహుదా నదిపై వంతెన నిర్మాణానికి రూ.7.30 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించిన ఏ ఒక్కటి అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. శత సంవత్సరాల చరిత్ర కలిగిన బిటి కళాశాల యూనివర్సిటీ 11 ఎకరాలతో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మదనపల్లికి 400 కోట్లు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తుంటే 14 కళాశాలలో ప్రారంభమయ్యాయని మదనపల్లిలో మాత్రం 10 శాతం పనులు కూడా పురోగతిలో లేవన్నారు. ముస్లిం మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని వారి ఆస్తులకు ప్రాణాలకు భద్రత కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఏఏ, ఎన్.ఆర్.సి బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చిందన్నారు. బిజెపితో కలసిన పార్టీలను ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని,9 గ్యారెంటీలతో ప్రతి కుటుంబానికి లబ్ధిని చేకూర్చుతామని స్పష్టం చేశారు. అనంతరం ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ మదనపల్లెలో మైనార్టీలకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పరిస్థితి లేదన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఇందుకు జగన్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇ.రవీంద్ర, సీనియర్ నాయకులు సోమశేఖర్,నారాయణ రెడ్డి,మస్తాన్, శ్రీనివాసులు, షాజహాన్ బాషా, ద్వారక నాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీర్, ఈశ్వరమ్మ, పాలేటి, మహబూబ్ పీర్, గంగులప్ప, శరత్ కుమార్ రెడ్డి, సయ్యద్, సోను, మహమ్మద్ అలీ, అమిర్ జాన్,బ య్యారెడ్డి, సమి, అల్లాబక్షు, ఖాసీం వలి, విజయ్ కుమార్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలలో ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ మైండ్స్



మదనపల్లె, మేజర్ న్యూస్: మదనపల్లి ముఖ్య కేంద్రంగా ఫుడ్ బ్యాంక్, రక్తదాన సేవలు, హెయిర్ డోనేషన్, స్నేక్ రెస్క్యూ వంటి పలు సేవా కార్యక్రమాలను హెల్పింగ్ మైండ్స్ నిర్వహిస్తోంది. హెల్పింగ్ మైండ్స్ 11వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాలలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు బషీర్ అండ్ ముస్కాన్ల సహకారంతో శానిటరి ప్యాడ్ బ్యాంక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ నెలసరి పీరియడ్స్ అనేది సహజమైన ప్రక్రియ అంటూ ఆ సమయంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలతోపాటు, అపోహలు తొలగిస్తూ,ఇంట్లో పాత చీరలు లాంటివి నెలసరికి వాడటం వల్ల ఎన్నో రకాల ఇన్ఫెక్షన్‌లకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాలకు రూరల్ ప్రాంతాల నుండి అమ్మాయిలు చదువుకోవడానికి వస్తూ ఉంటారు. వారికి అండగా శానిటరి ప్యాడ్ బ్యాంక్ సేవలు అందుతాయని పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థినుల కోసం శానిటరి ప్యాడ్ బ్యాంక్ సహకారం అందించిన హెల్పింగ్ మైండ్స్ సేవలను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు భవానీ దేవి,మోహన్,బాబు,నమ్రత,జ్యోతి,మోహనవల్లి,విష్ణు ప్రియ, సుబ్బరాయుడు, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,ఖాజా,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన వైద్య సిబ్బంది



సంబేపల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల విద్యార్థులకు గవద బిల్లలు వ్యాధి వ్యాప్తి చెందుతున్నందున సంబేపల్లి ప్రాథమిక పాఠశాలను వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. సోమవారం సిహెచ్ఓ రాణి ఆధ్వర్యంలో సూపర్వైజర్ కృష్ణవేణి ఏఎన్ఎం వరలక్ష్మి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు గవద బిల్లల వ్యాధి లక్షణాలను తెలియజేసిన ,లక్షణాలు ఉన్నవారిని పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. విద్యా ర్థులకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించారు. వ్యక్తిగత శుభ్రత పట్ల అవగాహన కల్పించారు . వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించి పలు ఆరోగ్య సూచనలు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు జయమ్మ, నాగేశ్వర నాయక్ ,ఆశా కార్యకర్తలు తముకు లక్ష్మీదేవి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## పాఠ్య ప్రణాళికతో మెరుగైన విద్యాబోధన



సంబేపల్లి, మేజర్‌న్యూస్: పాఠ్య ప్రణాళికలను ఉపయోగించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆదర్శ్ పాఠ శాలలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి సబ్జెక్టుకు అందజేసిన నిర్మాణాత్మక పాఠ్య ప్రణాళికలతో పాటు విద్యా విధానంలో వస్తున్న నూతన విజ్ఞా నాన్ని ఉప యోగించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యా యులదే అన్నారు. అనంతరంసి బి ఎస్ సి పాఠశాలల కోసం తయారుచేసిన నిర్మాణాత్మక పాఠ్య ప్రణాళికా పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రామాలలో తాగునీటి సమస్యకు ప్రత్యామ్నాయం ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:తంబళ్లపల్లె మండలంలోని సచివాలయాల పరిధిలోని 21 పంచాయతీలలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఏర్పడిన అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్ తో కలిసి మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచి వాలయ సిబ్బందితో సమీక్ష జరిపారు. వేసవికాలం దృష్ట్యా మారుమూల గ్రామాలలో తాగునీటి వనరులు అడుగంటి తాగునీరు సమస్య ఏర్పడిన వెంటనే ఆ గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయడం చేయాలని సూచించారు. అదేవిధంగా బుధవారం నుండి ఎన్నికల నిబంధనల మేరకు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ల పంపిణీ పై దృష్టి సారించా లన్నారు. పెన్షన్లు పంపిణీ సమయంలో ఎలాంటి ఫోటోలు, వీడియోలు తీయరాదన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విధి నిర్వహణలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సచివాలయాలలో అందుబాటులో ఉండి నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ఏఈ హరినాథ్, మండలం లోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాలు, పింఛన్లు ఆలస్యానికి జగన్ రెడ్డి కుట్రే.... టిడిపి నేతలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వుండాల్సిన వాలెంటీర్లు, వైసిపి కార్యకర్తలుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని కేంద్ర ఎన్నికల సంఘం వారిని విధులకు దూరం పెట్టడంతో, తమ తప్పును కప్పి పుచ్చి ప్రజలను పక్కదారి పట్టించడానికి తెలుగుదేశంపార్టీ మీద విషం చిమ్ముతూ అవ్వతాతల నోటికాడి పింఛన్లు ఎగ్గొట్టడానికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్ రెడ్డి కుట్రపన్నుతున్నారని, ఆయనకే గనుక చిత్తశుద్ధి వుంటే ప్రభుత్వ ఉద్యోగులు లేదా యితర అధికారుల చేత వెంటనే పింఛన్లు పంపిణీ చేయాలని, ఇదే కాకుండా ఎన్నికల కోడ్ వచ్చే కాస్త ముందు బటన్ నొక్కుడు కార్యక్రమం పెట్టి, నొక్కిన బటనే నొక్కుతూ డబ్బులడిగితే ఎన్నికల కోడ్కా సిందని కుంటిసాకులు చెపుతూ ఎన్నికల పబ్బం గడవాలని చూస్తున్న వైఎస్. జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సంసిద్ధం గా వున్నారని, లబ్దిదారుల పూర్తి వివరాలు తమరి దగ్గరే భద్రంగా వున్నందున వారికి వేయాల్సిన డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎందుకు జమ చేయకూడదు? అవ్వతాతల పింఛన్లు ఎగ్గొట్టాలని దిగజారుడు రాజకీయాలు చేస్తే ప్రజల పక్షాన ఆందోళన చేపట్టడానికి సంసిద్ధంగా వున్నామని, మరో మూడు నెలల్లో మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఈ వైయస్. జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టడానికి ప్రయత్నించిన మూడు నెలల పింఛను ఒకేసారి అందిస్తామని అంతవరకు అవ్వతాతలు కూడా మనోనిబ్బరంతో వుండాలని ధైర్యం నింపిన యీకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్ల మెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, తెలుగుయువత నాయకులు సిజె.సమర, ఆర్.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు

### రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్:రాయచోటి నియోజకవర్గం లోని టిడిపి కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదని దేనికైనా సిద్ధం అన రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన హసనాపురం పంచాయతీ లో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఆ గ్రామ గొల్లపల్లి కి చెందిన పప్పి రెడ్డి హరినాథ్ రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి శాసనసభ్యుడు శ్రీకాంత్ రెడ్డి తన అధికార దర్పంతో పోలీసు వ్యవస్థను వినియోగించుకుని గ్రామానికి ముగ్గురిని రౌడీలను తయారు చేసి టిడిపి కార్యకర్తలపై అరాచకాలు సృష్టిస్తున్నారని దానికి నేను సహించేది లేదని నా కార్యకర్తలు జోలికొస్తే సిద్ధపడతానని హెచ్చరించారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి, తన సొంత మండలం రామాపురం లో ఆయన ఏమి అభివృద్ధి చేశాడో చూపించాలని తన తండ్రి ఒక పర్యాయము తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగి వెలిగల్లు నుండి ప్రతి చెరువుకు నీరు అందిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు తన గ్రామ చెరువుకు సొంత మామిడి తోటలకు వెలుగల్లు నీరు తెప్పించుకొని మండలంలోని మిగతా చెరువుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. హస్నాపురం గ్రామం పెద్ద చెరువు క్రింద సుమారు 1500 ఎకరాలు సాగు భూమి బీడు భూములుగా మారిపోయాయని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తన గుత్తేదార కంపెనీ పి ఎల్ ఆర్ కన్స్ట్రక్షన్ కు వెలిగల్లు కుడి ఎడమ కాలువల పనులను దక్కించుకొని నాసిరకమైన పనులు చేసి కోట్లు దోచేశారని దానివల్ల చెరువులకు నీరు దక్కకుండా పోయిందన్నారు. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇంతవరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకొని ఆయన చనిపోయాక తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నాడు తప్ప నాకు సొంతంగా శ్రీకాంత్ రెడ్డికి ఓటు వేయండని ఏ రోజు గెలవలేదు. ప్రజాస్వామ్యపద్ధంగా తన ఎన్నికలకు దిగాలని ప్రజాస్వామ్యముకు విరుద్ధంగా ఎన్నికలకు దిగాలని చూస్తే నేను కూడా రెడీనని నీవు నీ సొంత గ్రామం లో నా కార్యకర్తలను ఇబ్బంది పెడితే రాయచోటిలో నిన్ను నేను తిరగనియ్యను అని ఆయన సవాల్ చేశారు. ఈ ఎన్నికల్లో నేను కచ్చితంగా గెలుస్తానని నియోజకవర్గాన్ని పలు రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి, ఒంటిమిట్ట శ్రీకాంత్ రెడ్డి హసనాపురం ఉప సర్పంచ్ ఇరుగుల్ రెడ్డి, రమేష్ నాయుడు గంగన్న సురేందర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య వన్యప్రాణి

### - ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించిన యువకులు



ఖాజీపేట మేజర్ న్యూస్:ఖాజీపేట మండల పరిధిలో గల లంకమల అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా కారు చిచ్చు వ్యాపించడంతో వన్యప్రాణులు అడవి నుంచి జనావాస ప్రాంతాలలోకి పరుగులు పెట్టాయి. అలా వచ్చిన వాటిలో ఒకటైన జింక ను కుక్కలు వెంబడిస్తుండగా పత్తూరు కు చెందిన కొందరు ముస్లిం యువకులు జింకను కాపాడి తమ సంరక్షణలో ఉంచుకొని దానిని ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించారు.ఫారెస్టు సిబ్బంది జింకను అటవీ ప్రాంతంలో వదిలారు.

### పెన్షన్లు పంచాలంటే పంచాయతీ అధికారులు లేరా..



బి కోడూరు, మేజర్‌న్యూస్ :బి. కోడూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలో దాదాపు 46గ్రామాలు ఉన్నాయి 110 మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నప్పటికీ 1వ తారీకు ప్రతి ఇంటికి వెళ్లి గంటలోపు పెన్షన్ పంపిణీ చేయవచ్చని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ఆరోపించారు. వాలంటీర్లు పెన్షన్లు పంచకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేశారు. వాలంటీర్ లేకపోతే ప్రతి ఇంటికి వెళ్లి 110 అధికారులు ఉంటే ఎందుకు పెన్షన్ పంపిణీ చేయలేక పోతున్నారన్నారు . కానీ ప్రజల ఆలోచనలు మార్చాలని చూస్తే నమ్మే పరిస్థితిలో ఎవరు లేరన్నారు. ఇంతవరకు పెన్షన్ పంపిణీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులను వితంతువులను వికలాంగులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు.

## విజయమ్మ విమర్శించే అర్హత జయరాములుకు లేదు

బి కోడూర్ మేజర్ న్యూస్ :బి.కోడూరు మండలం లో టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ విజయమ్మ కుటుంబాన్ని గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే జయరాములకు లేదన్నారు. ఐదు సంవత్సరాల ఎమ్మెల్యేగా ఉండి ఎస్సీ సామాజిక వర్గానికి ఏమి చేశావు చేసి ఉంటే ఒక్కటైనా నిరూపించు నీకు దమ్ముంటే అన్నారు. విజయమ్మను స్థానికరాలు కాదని అనడం దుర్మార్గమన్నారు. ఆమె పుట్టినప్పటి నుండి బద్వేల్ లో ఉంటూ విద్యాభ్యాసం కూడా బద్వేల్ లోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తలకు మోసం చేసిన ఏకైక వ్యక్తి నువ్వే అన్నారు. తమ సొంత లాభాల కోసం పని చేశావు తప్ప కార్యకర్తలకు ఏమైనా న్యాయం చేశావని ప్రశ్నించారు. నీది ఏ ఊరో తెలీక ఉక్కిరి బుక్కిరి అవుతున్నావ్ విజయమ్మ గురించి మాట్లాడే అర్హత దమ్ము నీకు లేదని ఆయన అన్నారు. టిడిపిలో ఉన్నప్పుడు కార్యకర్తలను ఇబ్బందులు గురి చేసావ్ తప్ప వారికి ఎటువంటి న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు మాత్రమే అభ్యర్థులు మారుస్తారు తప్ప వారికి ఎటువంటి అన్యాయం చేయలేదన్నారు. వారిని అభ్యర్థిగా నిలబెట్టినప్పుడు కష్టపడి పని చేయలేదా అని ప్రశ్నించారు. నువ్వు పోటీ చేస్తే కనీసం నీ సామాజిక వర్గంలోని 10 ఓట్లు కూడా వేపించుకునే సత్తా నీకు లేదన్నారు. ఎవరినైనా మాట్లాడే ముందు అర్హత మించి మాట్లాడకూడదు అన్నారు.

### నవోదయకి ఎంపికైన ప్రత్యూష విద్యార్థులు





పుల్లంపేట, మేజర్‌న్యూస్: ప్రస్తుత విద్యా సంవత్సరం లో శ్రీ ప్రత్యూష హై స్కూల్ నుండి నవోదయకు ఎస్. భావన సాయి సి. లలిత అనే ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్ ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుండి ఇద్దరు ముగ్గురు విద్యార్థులు ఆకేపాడు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపీ కావడం పట్ల ఉపాధ్యాయులు నరసింహులు, రవీంద్రబాబు, రాధా ,వాసుదేవరాజు, సరళమ్మ, సుధాకర్, ఈశ్వరయ్య, రహిమాన్ అభినందించారు.